# Pattu Jyothi
# పట్టుజ్యోతి

తెలుగు & ఇంగ్లీష్ మాస పత్రిక

Vol. 18, Issue No. 11 | E-mail : pattujyothi67@yahoo.com | May 2016
Postal Regn. No.H/SD/297/15-17 | Postal Regn. No.70432/1998 | Price : 50 Paisa


## పట్టుశాలి సంక్షేమ సంఘం, హైదరాబాద్

తేది. 24/04/2014 న శ్రీ జల్లేపల్లి మురళీధరరావు గారి అధ్యక్షతన కార్యవర్గ సమావేశం హోటల్ పార్కలేన్ నందు జరిగినది. ఈ సమావేశంలో పాల్గొన్న సభ్యులందరూ ఏకగ్రీవంగా అఖిల బారత పట్టుశాలి సంక్షేమ సంఘ జాతీయ సర్వసభ్య సమావేశమును హైదరాబాద్‌లో జరుపుటకు అమోదించిరి. ఇందుకుగాను అఖిల బారత పట్టుశాలి సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశమును జరిపి, జాతీయ సర్వసభ్య సమావేశ తేదీని తెలియపరచమని మనవి చేసిరి. మరియూ ఈ సంధర్భంగా ఒక సావనీర్‌ను విడుదల చేయవలసినదిగా విజ్ఞప్తి చేసిరి. ఇందుకుగాను తమ సహాయ సహకారాలను అందించగలమని మనవి చేసిరి.

– మాదుగుల హరి, కోశాదికారి

## అఖిల బారత పట్టుశాలి సంక్షేమ సంఘం

తేది. 22/05/2016న ఉదయం 11 గం॥లకు హోటల్ పార్కులేన్, 115, పార్క్‌లేన్, సికింద్రాబాద్–500 003 నందు అఖిల బారత పట్టుశాలి సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయుటకు నిర్ణయించితిమి. ఈ సమావేశమునకు కార్యవర్గ సభ్యులందరూ హాజరు కావల్సింగా మనవి చేస్తున్నారు. ప్రతీ సభ్యునికి నోటీసు ప్రత్యేకంగా పంపడం జరిగినది. కావున సభ్యులందరూ ఈ సమావేశానికి హాజరై ఈ సభను జయప్రదం చేయవలెనని ప్రార్థిస్తున్నాము.

– అల్లంశెట్టి కేశవరావు, ప్రధాన కార్యదర్శి

## ఆత్మవిమర్శకు పురిగొల్పే గీతాగానం

ఒక ప్రఖ్యాత సైంటిస్టు మీద భగవద్గీత వ్యక్తిగతంగా ఏ విదంగా ప్రభావం చేసిందో తెలిపే ప్రస్తావన ఇది. ఆల్బర్ట్ ఐన్‌స్టీన్‌కి సహచరుడుగా అణ్వస్త్రాన్ని రూపొందించడంలో పాల్గొన్న ప్రతిభాశాలి అతడు. అతడే రాబర్ట్ ఓపెన్‌హీమర్. ఆధ్యాత్మిక అంశాల మీద, గుహ్యమైన అంశాల మీద ఎంతో కుతూహలం ఆయన చైతన్యంలో సహజంగా స్థిరపడింది. నైతిక విలువలను, ధార్మిక జీవనశైలిని నరనరంలో నింపుకున్న వ్యక్తి ఆయన. ఆ అంశాలను జీవితంలో అన్వయం చేసుకోకపోతే ముక్తి లేదనీ, జీవితం సర్వనాశనమైపోయినట్లేననీ అన్నది ఆయన జీవిత సారాంశంగా తేల్చిన విషయం, వ్యక్తిత్వ విలువలను పరిశోదించి, ప్రయోగం దిశగా తీసుకెళ్ళే ప్రయత్నంలోనే భగవద్గీత ఆయనకు పరిచయం కలిగింది.

మన దేశంలో చాలా మంది గీతని చదవాలంటే మాతృభషలోనే లేదంటే ఇంగ్లీషులోనే చదువుతాం. కానీ, ఈ ప్రతిభాశాలి అమూల్యమైన గీతని దాని మూల భాష అయిన సంస్కృతంలోనే చదవాలని తీర్మానించుకున్నాడు. పంతం పట్టి, సంస్కృతంలో ఉద్దండ పండితుడైన ఓ అమెరికా వాసి వద్ద సంస్కృతం నేర్చుకున్నాడు. భాష మీద గట్టిపట్టు సంపాదించాడు. "దేవ భషని నేర్చుకుంటుంటే ఎంతో ఆనందం కలిగింది" అని పరవశించాడు. తన తండ్రికి కూడా ఆ భాష పట్ల అభిమానం కలిగేలా చేశాడు. విష్ణు వాహనమైన 'గరుడ' అనే పేరుని, తన కారుకి పెట్టుకున్నాడు. భగవద్గీత వ్యక్తపరిచిన భావాలు ఆయన జీవితంలో పడుగుపేకల్లా ఇమిడాయి. "అద్భుతమైన జీవనశైలికి గీత ఆలంబనం" అని ఆయన ప్రకటించాడు. భగవద్గీత ఓ "మార్వెలస్ టెక్స్ట్" అని మురిసిపోయాడు. " ప్రపంచవ్యాప్తంగా మనకు తెలిసిన భాషలన్నింటిలో కనిపించే తాత్విక గ్రంథాలన్నింటిలోకి గీత అత్యుత్తమ గ్రంథం" అని నిద్వంద్వంగా నిర్ణయించాడు ఓపెన్‌హీమర్.

జీవిత గమనంలో క్రమశిక్షణ, కర్మచరణ (డిసిప్లిన్ అండ్ వర్క్) మౌలికమైనవి అని తేల్చుకున్నాడయన. "క్రమశిక్షణ ద్వారానే ప్రశాంతి వస్తుంది. ఆ క్రమశిక్షణే జీవితంలో ఎదురయ్యే ప్రమాదాల నుంచి మనవి రక్షిస్తుంది. దీనిలో వైరాగ్యం (డిటాచ్‌మెంట్) కీలకమైనది" అని గ్రహించాడు " అనాసక్తతని వర్ణించడమే జీవిత లక్ష్యం" అని ఆయన స్పష్టం చేశాడు. గీతపట్ల ఆకర్షణ, గీతకు అన్వయం చేయాలన్న తపన ఆయనలో కలగడానికి కారణం కర్మయోగ సిద్ధాంతాం. ద్వంద్వ, క్లిష్ట జగత్తులో కర్మ సిద్ధాంతమే 'జీవన శైలి' విలువలను సమన్వయం చేసేదని ఆయన వాదించాడు.


అయితే ప్రగాఢమైన పథకం ఉన్నా, దానిని 'వాస్తవం' గా పరిణతి చెందించాలన్న విశ్వాసం అంత తేలిగ్గా స్థిరపడదని కూడా ఆయన అనుభవం. స్థిరత్వాన్ని నిభాయించడం అంత తేలిక కాదు. ఇది ఆయనకు అవగతమైనా, తప్పటడుగులు తప్పక పోయినా గీతపట్ల అభిరుచిని, ఆ దారిలోనే నడవడాన్ని ఆయన జీవిత పర్యంతం వదలలేదు. దీనిని "అభిమానపూర్వకమైన అనుసరణ"గా ఆయన అభివర్ణించాడు. ఇది కర్మయోగం, చేయడం కర్తవ్యం పలితం సందిగ్ధం. మనం గ్రహించినా, గ్రహించకపోయినా ఇదే గీతాసారం అన్నాడాయన. వీటినే విశదపరుస్తూ ఆయన, "కర్తవ్యం, కర్మాచరణం, క్రమశిక్షణ – వీటిని స్థిరంగా, అసందిగ్ధంగా ఆచరించాలి. కర్మఫలప్రాప్తిని ఆశించకూడదు. దాని పరిణామాలను పట్టించుకోకూడదు" అన్నాడు. కొంత కాలం పాటు ఫ్రాయిడ్, మార్క్స్‌ల సిద్ధాంతాలను నిశితంగా పరిశీలించిన ఓపెన్‌హీమర్ ఓ తాత్త్విక అన్వేషకుడుగా మన ముందు నిలుస్తాడు. అయితే , ఆయన ప్రయోగశాలలో శ్రీకృష్ణుడి గీత ఇమిడింది కానీ, తక్కిన మేధావుల వాదాలు దూరంగానే ఉండిపోయాయి. అణ్వస్త్ర పిస్ఫోటన జరుగుతుంటే, దూరం నుంచి గమనించిన ఓపెన్‌హీమర్ గీతలో విశ్వరూప సందర్శన ఘట్టంలోని ఓ శ్లోకాన్నిచదుకున్నాడు. "ఆకాశంలో వేలకొలది సూర్యుల కాంతి ఒక్కసారి వ్యక్తమైనప్పుడు ఆ కాంతి ఎలా ఉంటుందో, అది ఆ మహాత్ముడి కాంతికి సామ్యంగా ఉంది" అని ఆ శ్లోకానికి తాత్పర్యం. గీతలోని శ్లోకాలతో ఆయన అంతగా మమేకమయ్యాడు. అయితే, అణ్వస్త్ర ప్రయోగం వల్ల ఏ విధంగా చూసిన ఫలితాలు చాలా క్రూరమైనవి. మరి వాటికి జవాబుదారీ ఎవరిది? "పనిచేయడం వరకే నీ హక్కు వాటి ఫలాల మీద నీకు హక్కు లేదు" అని వాదిస్తే మన యువతరం అంగీకరిస్తుందా? గీతకు ఆచరణాత్మకంగా చక్కటి సమన్వయాలను అందిస్తున్న పూజ శ్రీ పరిపూర్ణనంద స్వామి వారి వాఖానాలు మనకు శిరోధార్యాలనడానికి సందేహం అక్కర్లేదు. శాస్త్రవేత్త, మేధావి అయిన ఓపెన్‌హీమర్ ఈ ప్రశ్నకు సమాధానమిస్తూ, గీతలోని ఓ శ్లోకాన్ని ఉదహరించాడు. దాని తాత్పర్యమిది. "యుద్ధంలో, అరణ్యంలో, పర్వత సానువుల్లో, ప్రభలమైన చీకటి సముద్రంలో, బాణాల, ఈటెల పరంపర మధ్య, నిద్రలో, అయోమయంలో, అవమానభరిత సందర్భాలలో మనిషికి అక్కరకు వచ్చేవి అతడు చేసిన పుణ్యకార్యలే." తన కర్మబంధాన్ని తాను సమర్థించుకుంటూ కూచోకుండా, ఓపెన్‌హీమర్ ఎంత చక్కని సమధానమిచ్చాడొ కదా! అందుకే ఓపెన్‌హీమర్ లాంటి వారిని అభిమానిద్దాం, స్వామీజీ వంటి వారిని అనుసరిద్దాం! "పనిచేయడం వరకే నీ హక్కు వాటి ఫలాల మీద నీకు హక్కు లేదు" "అనాసక్తతని వర్జించడమే జీవిత లక్ష్యం"

– ఆచార్య శివరామకృష్ణ

**భావనాఋషి జననము**

శ్రీమహావిష్ణువు మార్కండేయునికిచ్చిన వాగ్దానము ప్రకారము కల్పాంతమైన ప్రళయకాలమందు దర్శనమిచ్చినట్లుగ యజ్ఞకుండలము నుండి పటపత్రము మీద పవ్వలించిన బాలుని రీతి సహస్ర దళ పద్మముపై పవలించిన బాలుని రీతి సహస్ర దళ పద్మముపై పవలించు కోటి సూర్య తేజ సంభావితుడై చిద్విలాసముగా చిఱునవ్వులు చిందుతు తనకుడి కాలి బొటన వ్రేలును నోటియందుంచుకొని ఉద్దవించెను. ఆ సమయమున దేవతలు, అష్టదిక్పాలకులు పూల వర్షము కురుపించిరి. తుంబుర నారదాదులు వీణలు మీటుతు భగవంతుని లీలలు కీర్తించిరి. దేవకన్యలు, అప్సరసలు నాట్యము చేసిరి. జంతువులు కేరింతలతో గంతులు వేయగ, చిలుకులు, కోయిలలు పాటలు పాడగ నెమిళ్ళు నాట్యము చేసెను. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు వచ్చి బాలునిగాంచి దీవించిరి. మార్కెండేయుడు సంతోషముతో ఆ బాలుని తీసుకొని తన భార్య ధూమ్రావతికిచ్చెను. ఆమే పుత్ర ప్రేమతో హృదయమునకత్తుకొని లాలించి, బుజ్జగించెను.

అంత బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు దేవతలు, ఋషులు, అష్ట దిక్పాలకులు కలసి మార్కండేయ సుతులు తేజ సంపన్నులైన బాలర్క తేజులగు మార్కెండేయ తనుజుల నిరువురను పారిజాననునకు నమస్కరింపచేయగా సభ్బాలుర నవలోకించి దీవించి సకల సురముని ప్రభుతుల సమక్షమున మొదటి వాడు పంచమంత్రముల సమయమున ఉద్భవించినవాడు కావున "పంచపుటి" యనియు రెండవవాడు భాదనా పుత్రుడగుటచే "భవనాఋషి" యనియు. శ్రీమన్నారాయణుడు బాల రూపముతో ఉద్భవించెను. కాన "భావనారాయణుడు" అనియు, పద్మమునందు ఉద్భవించుటచే "పద్మశాలి" యనియు నామకరణముల చేసి బాలురను దీవించి తమ తమ నెలవులకు పయనమైనిరి.

## AKHILA BHARATHA PATTUSALI SAMSHEMA SANGHAM, HYDERABAD

The executive Body Meeting of Akhila Bharatha Pattusali Samkshema Sangham will be held on 22nd MAY, 2016 at Hotel Parklane, 115, Parklane, Secunderabd-500 003, (Phone No: 27840466, 27840399) at 11 A.M. to discuss the following business:

- To discuss about the conduct of Annual General Body Meeting.
- To discuss any other matter with the permission of Chair.

We are requesting all the executive body of ABPSS and the Executive Body of Hyderabad Pattusali Samkshema Sangham to participate in the meeting and make it grand success.

**-CA. Allamsetti Kesavarao, General Secretary.**

## Weaving and History

Weaving is a method of textile production in which two distinct sets of yarns or threads are interlaced at right angles to form a fabric orcloth. Similar methods are knitting, felting, and braiding or plaiting. The longitudinal threads are called the warp and the lateral threads are the weft or filling. (Weft or woof is an old English word meaning "that which is woven".]) The method in which these threads are inter woven affects the characteristics of the cloth.

Cloth is usually woven on a loom, a device that holds the warp threads in place while filling threads are woven through them. A fabric band which meets this definition of cloth (warp threads with a weft thread winding between) can also be made using other methods, includingtablet weaving, back-strap, or other techniques without looms.

The way the warp and filling threads interlace with each other is called the weave. The majority of woven products are created with one of three basic weaves: plain weave, satin weave, or twill. Woven cloth can be plain (in one colour or a simple pattern), or can be woven in decorative or artistic design.

There are some indications that weaving was already known in the Paleolithic era. An indistinct textile impression has been found at theDolní Věstonice site.

The earliest known Neolithic textile production is supported by a 2013 find of a piece of cloth woven from hemp, in burial F. 7121 at the Çatalhöyük site suggested to be from around 7000 BC. Further finds come from the advanced civilisation preserved in the pile dwellings in Switzerland. Another extant fragment from the Neolithic was found in Fayum, at a site dated to about 5000 BCE. This fragment is woven at about 12 threads by 9 threads per cm in a plain weave. Flax was the predominant fibre in Egypt at this time (3600 BCE) and continued popularity in the Nile Valley, though wool became the primary fibre used in other cultures around 2000 BCE.

Weaving was known in all the great civilisations, but no clear line of causality has been established. Early looms required two people to create the shed, and one person to pass through the filling. Early looms wove a fixed length of cloth, but later ones allowed warp to be wound out as the fell progressed. The weavers were often children or slaves. Weaving became simpler when the warp was sized

The role of the weaver: A distinction can be made between the role and lifestyle and status of a handloom weaver, and that of the powerloom weaver and craft weaver. The perceived threat of the power loom led to disquiet and industrial unrest. Well known protests movements such as the Luddites and the Chartists had hand loom weavers amongst their leaders. In the early 19th century power weaving became viable. Richard Guest in 1823 made a comparison of the productivity of power and hand loom weavers:

A very good Hand Weaver, a man twenty-five or thirty years of age, will weave two pieces of nine-eighths shirting per week, each twenty-four yards long, and containing one hundred and five shoots of weft in an inch, the reed of the cloth being a forty-four, Bolton count, and the warp and weft forty hanks to the pound, A Steam Loom Weaver, fifteen years of age, will in the same time weave seven similar pieces.

He then speculates about the wider economics of

Date of Publishing : 06-05-16
Date of Posting : 07-05-16

using power loom weavers:

...it may very safely be said, that the work done in a Steam Factory containing two hundred Looms, would, if done by hand Weavers, find employment and support for a population of more than two thousand persons.

Hand loom weavers: Hand loom weavers were mainly men- due to the strength needed to batten.[33] They worked from home sometimes in a well lit attic room. The women of the house would spin the thread they needed, and attend to finishing. Later women took to weaving, they obtained their thread from the spinning mill, and working as outworkers on a piecework contract. Over time competition from the power looms drove down the piece rate and they existed in increasing poverty.

**-Compelled by Chief Editor**

**WANTED BRIDE:** Name: V. Prakash, Father's Name: Vijay Kumar, DOB: 23/12/1989, Qualification: B.Com., Rasi: Dhanur, Height: 5'5", Occupation: Private Service, Salary: Rs.30,000/= per month,Contact: 9884846443.

## APPEAL

We appeal to all the community members to give donations generously to our Sangham to do more activities. The donations can be made by DD / Cheque in favour of **AKHILA BHARATHA PATTUSALI SAMKSHEMA SANGHAM** payable at Hyderabad to the following address: ABPSS, G-4, Diamond Towers, S.D.Road, Secunderabad - 500003




Postal Regn. No.H/SD/297/15-17 RNI Regn. No.70432/1998

**Owned Printed & Published by J. MURALIDHARA RAO, President For AKILA BHARATA PATTUSALI SANKSHEMA SANGAM**
**Designed and Printed by at RAMESH GRAPHICS, R.P. Road, Secunderabad - 500 003.**
**Chief Editor : CA A. KESAVA RAO, Cell : 9849062077**

**BOOK-POST**

From :
**PATTU JYOTHI**
G-5, Diamond Towers, S.D. Road,
Beside Belson Taj Hotel,
Secunderabad - 500 003.
Ph : 040 - 27815222